31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శుక్రవారం 23 జనవరి 2026 | పేజీలు : 8

## రాష్ట్రాభివృద్ధికి బిఆర్ఎస్సే ప్రత్యామ్నాయం



**చురకలు విలేకరి, మెట్ పల్లి, జనవరి 22** : తెలంగాణ రాష్ట్రాభివృద్ధికి బిఆర్ఎస్సే ప్రత్యామ్నా యమని కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజ య్ అన్నారు. గురువారం మెట్ పల్లి పట్టణానికి చెందిన బిజెపి పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి తోట ప్రసాద్ సుమలత తమ అనుచరులతో కలసి ఎమ్మెల్యే డా.సంజయ్ సమక్షంలో బిఆర్ఎస్ లో చేరారు. ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్యే పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే డా.సంజయ్ మాట్లాడుతూ మాజీ సీఎం కేసిఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని, నాడు బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధి పనులతో ప్రజలు సంతోషంగా ఉన్నారని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ సత్తా చాటుతుందన్నారు. కార్యకర్తలు, నాయకులు సమన్వయంతో పని చేస్తూ బిఆర్ఎస్ అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలన్నారు. స్థానిక బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




### ఎన్నికల విధులు ఎన్నికల నిబంధనలకు

## లోబడి నిర్వర్తించాలి

**జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జనవరి 22** : ఎన్నికల విధులు ఎన్నికల నిబంధనలకు లోబడి నిర్వర్తించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ అన్నారు. గురువారం జగిత్యాల జిల్లా ఐడిఓసి మీటింగ్ హాల్ లో నిర్వహించిన మున్సిపల్ మున్సిపల్ ఆర్వోలు, ఏఆర్ఓలకు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ మాట్లాడుతూ ఆర్వో, ఏఅర్వో లకు ఎన్నికల నిర్వహణకు సంబంధించిన కీలకమైన సూచనలు, మార్గదర్శకాలు అందించారు. ఎన్నికల ప్రక్రియను పూర్తిస్థాయిలో ఎన్నికల నిబంధనలు అనుసరించి నిర్వహించాలనే బాధ్యత ఆర్వో, ఏఅర్వో పైన ఉందని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల విధులు చాలా కీలక మైనదని, ప్రతీ అంశం పైన క్షుణ్ణంగా అవగాహన కల్పించుకొని విధులను నిర్వర్తించాలన్నారు. ఎన్నికల ముందు రోజు ఎన్నికల సామాగ్రి సేకరించడం, పూర్తి సామాగ్రి ఉందో లేదో ఎలా సరిచూసుకోవడం, ఓటర్ లిస్ట్, బ్యాలెట్ పేపర్స్ చెక్ చేసుకోవడం, బ్యాలెట్ బాక్స్ ఎలా సీల్ -2లో



## రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



**ముత్తునూర్ లిఫ్ట్ ఇరిగేషన్ పునఃప్రారంభించిన రాష్ట్ర మంత్రి అడ్లూరి**

**చురకలు, విలేఖరి, వెల్గటూర్, జనవరి 22** : రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేత్రత్వంలో రైతుల సంక్షేమంకోసమే పనిచేస్తుందని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మన్ కుమార్ స్పష్టం చేశారు.జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం ముత్తునూ ర్ గోదావరితీరంలోని ఇరిగేషన్ లిఫ్ట్ మరమ్మతుల అనంతరం గురువారం పునఃప్రారంభించిన అనంతరం అయన మాట్లాడు తూ, లిఫ్ట్ ఇరిగేషన్ కు సంబం ధించి ట్రాన్స్ఫార్మర్‌లోని కాపర్ క్రితం గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించుకు పోవడంతో గత కొంతకాలంగా పనిచేయక రైతు ల పంటపొలాలకు సాగు నీరు అందక ఇబ్బందులు పడుతున్న విషయం రైతులు తన దృష్టికి తీసుకు రావడంతో వెంటనే స్పందించి రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి తో -2లో

### వసంత పంచమి మహోత్సవ వేడుకలకు

## ముస్తాబైన శ్రీ మహాశక్తి దేవాలయం

- చిన్నారుల అక్షరాభ్యాసానికి కొంగు బంగారంగా మారిన "శ్రీ మహా సరస్వతి" అమ్మవారు
- భక్తుల పాలిట మరో బాసర క్షేత్రంలా మారిన శ్రీ మహాశక్తి ఆలయం.
- వసంత పంచమి పూజ వేడుకల్లో పాల్గొననున్న కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్



**చురకలు విలేఖరి,కరీంనగర్, జనవరి, 22** : కరీంనగర్ లోని మహిమాన్విత దివ్యక్షేత్రం శ్రీ మహాశక్తి దేవాలయం శుక్రవారం రోజున జరిగే వసంత పంచమి వేడుకల కోసం సర్వాంగ సుందరంగా ముస్తాబయింది. శ్రీశ్రీశ్రీ జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ విద్యారణ్య భారతి స్వామివారి దివ్య ఆశీస్సులతో వసంత పంచమి మహోత్సవ పూజా వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించడానికి ఆలయ నిర్వాహకులు తగిన ఏర్పాటు చేశారు. దేవాలయ ప్రాంగణాన్ని విద్యుత్ దీపాలు, రకరకాలపూల అలంకరణతో ఆకర్షనీయంగా తీర్చిదిద్దారు. వసంత పంచమి సందర్భంగా శ్రీ మహాశక్తి దేవాలయం లో ఉదయం 4 గం.లకు శ్రీ లక్ష్మీ గణపతి స్వామివారికి, -2లో

## వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలకు పటిష్ట బందోబస్తు

**•పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం**





**చురకలు క్రైమ్ ప్రతినిధి కరీంనగర్, జనవరి 22** : కరీంనగర్, స్థానిక మార్కెట్ రోడ్డులోని శ్రీ వేంకటేశ్వర దేవస్థానంలో నేటి నుండి (జనవరి 23, శుక్రవారం) ప్రారంభం కానున్న శ్రీ లక్ష్మి, పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలను పురస్కరించు కొని పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం బందోబస్తు ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.గురువారం ఆలయ ప్రాంగణాన్ని సందర్శించిన సీపీ, బందోబస్తు మ్యాప్‌ను నిశితంగా పర్యవేక్షించారు. జనవరి 23 నుండి 29 వరకు వారం రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాలకు భారీ సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా సీపీ అధికారులతో మాట్లాడుతూ... స్వామి వారి దర్శనానికి వచ్చే భక్తులకు అసౌకర్యం కలగకుండా క్యూ లైన్ల వద్ద పటిష్టమైన బారికేడింగ్ ఏర్పాటు చేసేలా చూడాలన్నారు. శ్రీవారి కళ్యాణం జరిగే మండపం వద్ద తోపులాట జరగకుండా ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. ప్రసాద వితరణ కేంద్రాల వద్ద క్రమశిక్షణతో కూడిన బందోబస్తు -2లో

# జగిత్యాలలో ఐటీ హబ్ ఏర్పాటు చేయాలి

**-ప్రభుత్వానికి ప్రవాస భారతీయుడు వడ్డేపల్లి గంగాధర్ విజ్ఞప్తి**



**చురకలు విలేకరి,జగిత్యాల,జనవరి 22 :** జగిత్యాల జిల్లాలో ఐటీ హబ్ ఏర్పాటు చేయాలని అమెరికాకు చెందిన ప్రవాస భారతీయుడు,జగిత్యాల వాసి వడ్డేపల్లి గంగాధర్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రపంచీకరణ కాలంలో ఉద్యోగాల కోసం గ్రామాల నుంచి నగరాలకు వలస వెళ్లాల్సిన పరిస్థితి అనివార్యంగా మారిందని,ఈ పరిస్థితిని మార్చాలనే ఆలోచనతోనే తాను ముందుకొచ్చినట్లు ఆయన తెలిపారు.గత 30 ఏళ్లుగా అమెరికాలో నివసిస్తున్న వడ్డేపల్లి గంగాధర్ యాక్సియోస్ ఇంటర్నేషనల్ టెక్నాలజీ సంస్థకు సీఈవోగా వ్యవహరిస్తూ ఇండియా,అమెరికా, కెనడాల్లో కంపెనీలు స్థాపించి వందల మందికి ఉద్యోగాలు కల్పిస్తున్న విజయవంతమైన పారిశ్రామికవేత్తగా గుర్తింపు పొందారు.అయినప్పటికీ,తన జన్మస్థలం జగిత్యాల అభివృద్ధి పట్ల ఆయనకు ఉన్న అనురాగం ప్రత్యేకంగా కనిపిస్తుందని చెప్పారు.తన మనసంతా పుట్టిన గడ్డపైనే ఉందని,అక్కడి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే తన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. జగిత్యాల ప్రాంతంలో ఐటీ హబ్ ఏర్పాటు చేస్తే, ఇక్కడి యువత ఉద్యోగాల కోసం హైదరాబాద్, బెంగళూరు వంటి దూర నగరాలకు వెళ్లాల్సిన అవసరం ఉండదని వడ్డేపల్లి గంగాధర్ అన్నారు. సొంత గ్రామాల్లోనే ఉంటూ భార్యా పిల్లలు, తల్లిదండ్రులతో కలిసి జీవిస్తూ ఉద్యోగాలు చేసుకునే అవకాశం లభిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. దూర ప్రాంతాల్లో ఉద్యోగాలు చేస్తే అధిక ఖర్చులు, నివాస సమస్యలు, జీతం సరిపోకపోవడం వంటి ఇబ్బందులు ఎదురవుతున్నాయని, జిల్లా కేంద్రాల్లో ఐటీ హబ్‌లు ఏర్పడితే ఉద్యోగులు, సంస్థలు రెండింటికీ మేలు జరుగుతుందని ఆయన వివరించారు. తన వంతుగా కొండగట్టు జేఎన్టీయూ పరిసర ప్రాంతాల్లో సాఫ్ట్‌వేర్ కంపెనీని స్థాపించేందుకు సిద్ధంగా ఉన్నానని, తొలి దశలోనే 100 మందికి పైగా ఉద్యోగాలు కల్పిస్తానని వడ్డేపల్లి గంగాధర్ స్పష్టం చేశారు.ఇది మాటలకే పరిమితం కాకుండా కార్యాచరణతో కూడిన ప్రతిపాదనగా ప్రభుత్వం పరిగణించాలని ఆయన కోరారు. ప్రభుత్వం సరైన విధాన మద్దతు, మౌలిక వసతులు కల్పిస్తే జగిత్యాల ఐటీ రంగంలో మంచి గుర్తింపు సాధించ గలదని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.వ్యాపారంతో పాటు సమాజ సేవను కూడా సమానంగా భావించే వ్యక్తిగా వడ్డేపల్లి గంగాధర్ తన పుట్టిన ప్రాంతంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల భవిష్యత్తు కోసం ఇప్పటికే పలు సేవా కార్యక్రమాలు నిర్వహించి నట్లు తెలిపారు.ఇది కేవలం దానధర్మం కాదని,స్థానిక యువత భవిష్యత్తుపై పెట్టుబడిగా చూడాలని ఆయన అన్నారు.

# శివుడి శాపంతో బ్రహ్మ దేవుడికి ఆలయాలు, పూజలు లేవు

**-శివపురాణ ప్రవచనంలో బ్రహ్మశ్రీ భాస్కర శర్మ అభిభాషణ**




**చురకలు విలేకరి,జగిత్యాల,జనవరి 22 :**


దేవతలందరికి ఆలయాలున్నాయి కానీ బ్రహ్మదేవుడికి మాత్రం శివుడి శాపం వల్ల ఆలయాలు ఎక్కడ లేవని, అంతేకాకుండా పూజలు సైతం బ్రహ్మ నోచుకోలేదని భాగవత సప్తాహ ప్రవచనకర్త, బ్రాహ్మశ్రీ బుర్రా భాస్కర శర్మ అన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రం గుట్ట రాజేశ్వర స్వామి దేవాలయ ఆవరణలో భాగవత సప్తాహ ప్రవచన కర్త, అభినవ శుక, భాగవత భాస్కర బిరుదాంకితులు బ్రహ్మశ్రీ బుర్రా భాస్కర శర్మచే శ్రీ శివ మహాపురాణ ప్రవచన జ్ఞాన యజ్ఞం గురువారం 3వ రోజుకు చేరింది.ఈ సందర్భంగా భాస్కర శర్మ ప్రసంగిస్తూ...శివుడు భోళా శంకరుడని, శివుడి ఆజ్ఞ లేనిదే చీమైనా కుట్టదని చెబుతూ,శివుడు అభిషేకప్రియుడని,ఏ విధంగా పూజించిన కరుణిస్తాడని తెలిపారు.మాఘమాసం యజ్ఞ స్వరూపమని,మంగళకరమైనదని వివరించారు.మానవునిలో ఒక్క సత్వ గుణమే ఉంటే సరిపోదని, తమో,రజో, గుణాలు కూడా,ఉండాలని భాస్కర శర్మ వివరించారు.ఈ గుణాలను మంచిగా ఉపయోగిస్తే సద్గుణాలని, చెడుకు ఉపయోగిస్తే దుర్గునాలు అంటారని తెలిపారు.నారదునిలో ప్రవేశించిన గర్వం గురించి,శక్తి పీఠాలు 18 కాదని 54 అని,కామ,క్రోధ,లోభ,మోహ, మద, మాత్సర్యల గురించి ఎంతో చక్కగా వివరించారు.శివ పురాణంలోని అనేక ఘట్టాలను భక్తుల హృదయాలకు హత్తుకునే విధంగా వివరించారు. కార్యక్రమం అనంతరం భక్తులకు అన్న ప్రసాదం అందించారు.అన్న ప్రసాద దాతగా హైదరాబాద్‌కు చెందిన గుంట లక్ష్మీనారాయణ దంపతులు పాల్గొన్నారు .ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు గుంటి జగదీశ్వర్, కార్యక్రమ నిర్వాహకులు నరేందుల అమర్,ఊటూరి భాస్కర్,ఊటూరి లక్ష్మీనరసింహారావు, ఊటూరి వేణుగోపాల్, కొత్తపెల్లి శ్రీనివాస్, ఊటూరి శ్రీనివాస్, ఊటూరి ప్రసాద్, ఊటూరి మహేష్, ఊటూరి నాగభూషణం, ఊటూరి హరీష్, ఉటూరి కళ్యాణి, జానకి, లక్ష్మి, విజయ, అపర్ణ,లక్ష్మి, శ్రీదేవి, విజయ, సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం, భక్తులు పాల్గొన్నారు.



# అనుమానస్పద వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**-మెట్‌పల్లి సీఐ అనిల్ కుమార్**





**చురకలు విలేకరి, మెట్ పల్లి, జనవరి 22 :** అనుమానాస్పద వ్యక్తుల పట్ల పట్టణ ప్రజల అప్రమత్తంగా ఉండాలని మెట్ పల్లి సీఐ అనిల్ కుమార్ సూచించారు. గురువారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 20న పట్టణానికి చెందిన గంగు ఆమె కుమారుడు రవికుమార్ లపై ఇద్దరు గుర్తు తెలియ వ్యక్తులు దాడి చేసి మెడలోని బంగారు చైను లాక్కెళ్లారని, ఈ ఘటనలో ముమ్మరంగా దర్యాప్తు కొనసాగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా దోపిడీకి పాల్పడినట్లు అనుమానిస్తున్న వ్యక్తుల ఫోటోలను వారు సోషల్ మీడియాకు విడుదల చేశారు. అగంతకులను గుర్తించిన సమాచారం అందిచాలని తెలిపారు. సమాచారం అందించిన వివారాలను గోప్యంగా ఉంచబడుతుందని, అవసరమైతే శాఖ పరంగా వారికి ప్రోత్సాహక నగదులను అందిస్తామన్నారు. ముఖ్యంగా మహిళలు బయటకు వెళ్ళినప్పుడు తమ నగల పట్ల అప్రమత్తంగా ఉండి కాపాడుకోవాలని సిఐ అనిల్ కుమార్ తెలిపారు.

## క్రీడల అభివృద్ధికి సహకరిస్తా

**-రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**



**చురకలు విలేకరి,ధర్మపురి,జనవరి 22 :** ధర్మపురి నియోజకవర్గంలో క్రీడల అభివృద్ధి కోసం తన వంతు సహకారాలు అందిసానని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.గురువారం పట్టణంలోని మైదానంలో మార్నింగ్ వాక్ చేస్తూ మార్నింగ్ వాకర్లను పలకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్క క్రీడాకారుని సమస్యను సంపూర్ణంగా తెలుసుకొని సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ అందరిని పలకరిస్తూ మార్నింగ్ వాక్ చేయడంతో సమస్యల పరిష్కారం పట్ల ఆయనకు ఉన్న చిత్తశుద్ధిని స్థానికులు అభినందిస్తున్నారు.ఆయన వెంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సంఘనబట్ల దినేష్,ఓజ్జల లక్ష్మణ్ పాల్గొన్నారు.

## పిల్లల సంతోషమే సరస్వతీకి ఇష్టం

**-దుర్గ భాయ్ దేశముఖ్ ఆర్గనైజేషన్ అధ్యక్షురాలు దాసరి రజని**



**చురకలు విలేకరి,జగిత్యాల,జనవరి 22 :** పిల్లల సంతోషంగా ఉండడమే సరస్వతికి చాలా ఇష్టమని, అందుకే చదువుల తల్లి వద్ద పిల్లలు మొదటగా అక్షరాభ్యాసం చేస్తారని దుర్గభాయ్ దేశముఖ్ ఆర్గనైజేషన్ అధ్యక్షురాలు దాసరి రజని అన్నారు. జగిత్యాలకు చెందిన ఆర్గనైజేషన్ అధ్యక్షురాలు దాసరి రజని వసంత పంచమిని పురస్కరించుకొని చిన్న పిల్లలకు నోట్ బుక్కులు, పెన్నులు, డ్రాయింగ్ బుక్కులు,కలర్ పెన్సిల్లు అందజేశారు.ఈ సందర్భంగా రజని మాట్లాడుతూ వసంత పంచమి పర్వదినంను చిన్నారులు పవిత్రంగా భావిస్తారాని పేర్కొన్నారు.గత కొన్నేళ్లుగా పేదల కోసం పలు సామాజిక సేవా కార్యక్రమాలు చేశానని తెలిపారు.చిన్నారుల కళ్ళల్లో సంతోషాన్ని చూడడమే తన లక్ష్యమని రజని తెలిపారు.సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్న రజనీని పలువురు అభినందించారు.ఈ కార్యక్రమంలో ఆర్గనైజేషన్ ఉపాధ్యక్షురాలు ఎక్కల్దేవి శోభా, సలహాధారులు టీవీ అశోక్ కుమార్, బివి సుబ్బలక్ష్మి, కో ఆర్డినేటర్ నరేష్ యాదవ్, కో -కన్వీనర్ ఎన్నం కిషన్ రెడ్డి, కార్యదర్శి ఎక్కల్ దేవి లహరీ, లక్ష్మి హరిశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## తాత్కాలిక రహదారికి మరమ్మత్తులు



**చురకలు విలేకరి,మెట్‌పల్లి,జనవరి 22 :** మెట్‌పల్లి మండలంలోని ఆత్మకూర్ గ్రామంలో రహదారి దెబ్బతిని ప్రజలు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో,ప్రజల సౌకర్యార్థం,గ్రామ సర్పంచ్ చిట్యాల రాజారాంరోడ్డు మరమ్మత్తులను చేపట్టారు.ఈ మేరకు బుధవారం గ్రామపంచాయతీ కార్యాలయం వరకు మొరం పోయించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చేశారు.ఈ సందర్భం గా సర్పంచ్ మాట్లాడుతూ ఇలా మొరం పోయించడం వలన గ్రామ ప్రజలు కొంతమేర సౌకర్యం పొందుతారని తెలిపారు.గ్రామ అభివృద్ధికి ఇలాంటి పనులు నిరంతరం కొనసాగిస్తానని పేర్కొన్నారు.

# ఘనంగా బాల రాముడి రెండవ వార్షికోత్సవ వేడుకలు



**చురకలు ప్రతినిధి,జగిత్యాల జనవరి 22 :** సుమారు అయిదు వందల ఏళ్ల తర్వాత అనేక మంది యువకుల ప్రాణ త్యాగాల ఫలితంగా అయోధ్యలో రామ మందిర నిర్మాణం జరిగి,బాల రాముడిని ప్రతిష్టించుకున్నామని భారత్ సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ ఏసిఎస్ రాజు అన్నారు. అయోధ్య ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని నిర్వహించిన భారత్ సురక్ష సమితి రెండేళ్ల క్రితం జనవరి 22 న అయోధ్యలో బాలరాముడు విగ్రహా ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేతుల మీదుగా నిర్వహించడం జరిగిందని, రెండవ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం జగిత్యాల విద్యానగర్ ఎడ్ల అంగడిలో గల శ్రీ సీతారామాంజనెయ స్వామి దేవాలయంలో భారత్ సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు,మాజీ కౌన్సిలర్ ఏసీఎస్ రాజు,మాజీ కౌన్సిలర్ అరవ లక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో భక్తి శ్రద్ధలతో ఘనంగా పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఏసిఎస్ రాజు, సామాజిక సమరసత వేదిక అధ్యక్షులు చిట్ల గంగాధర్,భారత్ సురక్ష సమితి ప్రధాన కార్యదర్శి, న్యాయవాది అక్కినపల్లి కాశీనాథంలు మాట్లాడుతూ బీజేపీ సీనియర్ నాయకులు,భారతదేశ మాజీ ఉప ప్రధానమంత్రి ప్రధానంగా లాల్ కృష్ణ అద్వానీ శ్రీరామ జన్మభూమి రథయాత్ర ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సంకల్పంతో ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాదిమంది హిందువుల కల సాకారం అయ్యిందని కొనియాడారు. విదేశీయుల దాడుల వల్ల దేశంలో వేలాది దేవాలయాలు ధ్వంసం చేయబడ్డాయని, ఇప్పుడు కూడా అలాంటి పరిస్థితులే ఉన్నాయని దేవాలయాల రక్షణకు, ధర్మరక్షణకు హిందువులు సంఘటితం కావాలని, ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి మరొకసారి అవకాశం కల్పించి రామరాజ్య స్థాపనకు అవకాశం కూడా ఇవ్వాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రామాలయ కమిటీ సభ్యులు జాబితాపూర్ వెంకట్రావు, నర్సింగారావు,మాజీ ఎంపీపీ వెంకటేశ్వరరావు,కొండపల్లి నర్సింగరావు,చిరంజీవి ఆనందరావు, పైడిపల్లి రాఘవరావు,ఎన్ వెంకటేశ్వర రావు,కార్యదర్శి సింగం గంగాధర్, ఉపాధ్యక్షులు వేముల పోచమల్లు, సమరసత వేదిక పట్టణ అధ్యక్షుడు బొందుకూరు శ్రీనివాస్, విహెచ్పి కోశాధికారి మామిడాల రాములు, న్యాయవాది అనుమల భుజంగం, ఎడమల వెంకట్ రెడ్డి,కొత్తకొండ బాలన్న, ఆర్ఎస్ఎస్ వీరన్న,మాడంపల్లి గంగాధర్,కొక్కుల ఆంజనేయులు, నరేందర్ రాజు,గొల్లపెల్లి సత్యనారాయణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పొలాస వ్యవసాయ పరిశోధనా కేంద్రం సందర్శన

**చురకలు విలేకరి, జగిత్యాల, జనవరి 22 :** జగిత్యాల పట్టణంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల బి.ఎస్.సి విభాగ విద్యార్థినులు క్షేత్ర స్థాయి పరిశీలనలో భాగంగా గురువారం రోజున పొలాసలోని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానాన్ని సందర్శించారు.ఈ పర్యటనలో భాగంగా సుమారు 35 మంది విద్యార్థినులు పరిశోధనా కేంద్రంలోని వివిధ విభాగాలను మరియు ప్రయోగాత్మక సాగు క్షేత్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు. పర్యటనలో పరిశోధనా కేంద్రంలోని శాస్త్రవేత్తలు విద్యార్థినులకు నూతన వంగడాల సృష్టి, తెగుళ్ల నివారణా పద్ధతులు మరియు భూసార పరీక్షల ప్రాముఖ్యత గురించి వివరించారు. వృక్షశాస్త్రం,జంతుశాస్త్రం,రసాయన శాస్త్ర పాఠ్యాంశాలకు వ్యవసాయ రంగానికి ఉన్న సంబంధాన్ని విద్యార్థినులు ప్రత్యక్షంగా చూసి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల బాటనీ, జూవాలజీ,కెమిస్ట్రీ విభాగాల అధ్యాపకులు విద్యార్థినులకు మార్గనిర్దేశం చేశారు.విద్యార్థినుల జిజ్ఞాసను, అధ్యాపకుల చొరవను కళాశాల ఇన్-చార్జ్ ప్రిన్సిపాల్ డాక్టర్ జి.చంద్రయ్య ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థినులు




కేవలం తరగతి గదులకే పరిమితం కాకుండా,ఇలాంటి పరిశోధనా సంస్థలను సందర్శించడం వల్ల వారిలో శాస్త్రీయ దృక్పథం పెరుగుతుందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ సుజాత,జి. నీరజ, డాక్టర్ వాసవి పాల్గొన్నారు.వ్యవసాయ రంగంలో జరుగుతున్న అత్యాధునిక పరిశోధనలను విద్యార్థినులు స్వయంగా తెలుసు కోవడం వారి భవిష్యత్తుకు ఎంతో ఉపయోగకరం ఇంఛార్జ్ ప్రిన్సిపాల్ డాక్టర్ జి. చంద్రయ్య అన్నారు.

# హుజురాబాద్ మున్సి"పాలన"పై ముద్రవేసిన కమిషనర్ సమ్మయ్య

## -బదిలీపై వెళ్తున్న కమిషనర్‌ను సన్మానించిన సిబ్బంది



**చురకలు ప్రతినిధి,హుజురాబాద్, జనవరి 22 :** హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ గా ఏడాది పాటు పనిచేసిన కె. సమ్మయ్య మున్సి"పాలన"పై తనదైన ముద్ర వేశారు. గత ఏడాది జనవరి 31 న అయన కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించారు. అప్పటికే పాలకవర్గం పదవీ కాలం ముగిసింది. పాలకవర్గం లేకున్నప్పటికీ సమ్మయ్య అన్నీ తానై వ్యవహరించారు.మున్సిపాలిటీ సిబ్బందిలో క్రమశిక్షణ తీసుకువచ్చారు.అలాగే మున్సిపల్ ఆవరణలో చెత్తాచెదారం లేకుండా చేసారు.పార్కును గ్రీనరీగా నిర్వహించారు.ప్రతిరోజూ పారిశుధ్యం, తాగునీటి సరఫరా,వీధి దీపాలు ఇతర పనులు పర్యవేక్షించారు.ప్రధాన రహదారుల్లో డివైడర్లపై ఉన్న మొక్కల నిర్వహణ క్రమబద్దీకరించారు.ప్రధాన రహదారుల్లో డ్రైనేజి నిర్మాణం చేపట్టారు.అస్తవ్యస్తంగా ఉన్న మున్సిపల్ ఆర్థిక వ్యవస్థను బాగుచేసారు.పాలనలో పారదర్శకత తీసుకువచ్చారు.బిల్లుల చెల్లింపులో ప్రాధాన్యత క్రమాన్ని పాటించారు. సిబ్బందిని ప్రోత్సహిస్తూ.. వారిలో భరోసా నింపారు.అలాగే సద్దుల బతుకమ్మ,దసరా ఉత్సవాలను సక్సెస్ చేసారు.మరోవైపు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, లబ్దిదారులకు అందాల్సిన సంక్షేమ కార్యక్రమాలను ఎప్పటికపుడు పర్యవేక్షించారు.ఎవరు ఏ సమస్యను తన దృష్టికి తీసుకువచ్చినా తక్షణమే పరిష్కరించే ప్రయత్నం చేసారు.మున్సిపాలిటీకి కొత్త వాహనాలు, ఒక జెసిబి కొనుగోలు చేసారు.అవి నిర్వహణ పనులకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి.పట్టణంలో భారీ వర్షాలకు రెండుసార్లు వరదలు వచ్చినప్పటికి ప్రజలకు ఎలాంటి హాని కలగకుండా చూడడంతో పాటు బాధితులకు అండగా నిలిచారు.వీటితో పాటు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఎల్కతుర్తి మండలం దండేపల్లి గ్రామానికి చెందిన అత్యంత నిరుపేద కుటుంబంలో పుట్టిన కమిషనర్ సమ్మయ్య మొదట ఉపాధ్యాయునిగా పనిచేసారు.తదనంతరం గ్రూప్ 2 అధికారిగా ఎంపికయ్యారు.

**కమిషనర్ సమ్మయ్యకు ఘన సన్మానం**

హుజురాబాద్ కమిషనర్ గా ఏడాదిపాటు పనిచేసి విశేష సేవలందించిన కెంసారపు సమ్మయ్యను పలువురు అభినందిస్తున్నారు.రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ ఎన్నికల దృష్ట్యా ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు కమిషనర్ల బదిలీలు జరిగాయి.అయితే కమిషనర్ హైదరాబాద్‌లోని సెక్రెటేరియట్‌కు బదిలీ అయ్యారు.కాగా గురువారం సమ్మయ్యను మున్సిపల్ సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఆయన సేవలను ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ భూపాల్ రెడ్డి,టౌన్ ప్లానింగ్ అధికారి అశ్విని గాంధీ,ఏఈ నరేష్,సానిటరీ ఇన్స్పెక్టర్ కిరణ్,సిబ్బంది ప్రతాప రాజు, ఆరెల్లి రమేష్,రొంటాల సుధీర్, పాలకుర్తి అనిల్,కుమార్,డి శ్రీనివాస్, బండ వెంకటేష్,మాటూరి వేణుగోపాల్, సాయిరాం, రామ్ రెడ్డి, మారుతి, మెప్మా సిబ్బంది రమాదేవి, స్వరూప, అనూష తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు లక్ష్యాలకు అనుగుణంగా చదవాలి

## -బాలల హక్కులపై ప్రతి ఒక్కరు అవగాహన కల్గి ఉండాలి

## -టిజి ఎస్సీపిసిఆర్ ఛైర్మన్ సీతా దయాకర్ రెడ్డి



**చురకలు ప్రతినిధి, జగిత్యాల,జనవరి22 :** విద్యార్థులు లక్ష్యాలకు అనుగుణంగా చదవాలని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని, బాలల హక్కులపై ప్రతి ఒక్కరు అవగాహన కల్గి ఉండాలని టిజి ఎస్సీపిసిఆర్ ఛైర్మన్ సీతా దయాకర్రెడ్డి అన్నారు. గురువారం మల్యాల మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని తెలంగాణ స్టేట్ కమిషనర్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్ ఛైర్మన్ సీతా దయాకర్రెడ్డి, బృందం సభ్యులు వచన్ కుమార్, అపర్ణ, ప్రేమలత అగర్వాల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పరిసరాల పరిశుభ్రత పరిశీలించి, విద్యార్థులతో మాట్లాడి ఏమైనా సమస్యలు ఉన్నాయా అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ పదవ తరగతి, ఇంటర్ విద్యార్థులకు కేరీర్ గైడెన్స్పై అవగాహన కల్పించి, విద్యార్థులు లక్ష్యాలకు అనుగుణంగా చదవాలని సూచించారు. బాలల రక్షణ హక్కుల గురించి, ఫోక్సో యాక్ట్, చైల్డ్ హెల్ప్ లైన్ నంబర్లపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి కె.రాము, సెక్టోరియల్ ఆఫీసర్ మహేష్, మండల విద్యాధికారి ఎన్.జయసింహారావు, తహసీల్దార్ వసంత, జిల్లా చైల్డ్ వెల్ఫేర్ అధికారి హరీష్, పాఠశాల ప్రత్యేక అధికారి స్రవంతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# టిపిసిసి అధ్యక్షుని సన్మానించిన కాచే



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 22 :** మంత్రి పట్టణానికి చెందిన టిపిసిసి సమన్వయ కమిటీ సభ్యులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు శశి భూషణ్ కాచే టిపిసిసి అధ్యక్షుడు ఎమ్మెల్సీ మహేష్ గౌడ్‌ను శాలువతో సత్కరించారు. రాబోయే మున్సిపల్ ఎన్నికలపై చర్చించేందుకు హైదరాబాద్లో టీపీసీసీ ఎన్నికల సంఘం సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో మంథని పట్టణానికి చెందిన టిపిసిసి ఎన్నికల సంఘం సమన్వయ కమిటీ సభ్యులు శశిభూషణ్ కాచే పాల్గొన్నారు. టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్కుమార్ గౌడ్ సభ్యులందరికీ మార్గనిర్దేశం చేశారు.ఈ సందర్భంగా టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్కుమార్ గౌడ్‌ను శశి భూషణ్ కాచే శాలువాతో ఘనంగా సన్మానించారు.

# లక్ష్మి ప్రసన్న గ్రామ సంఘ భవనంకు స్థలం కేటాయింపు



**చురకలు,విలేఖరి,వెల్గటూర్,జనవరి 22 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం తాళ్లకోత్తపేట గ్రామ లక్ష్మి ప్రసన్న గ్రామ సంఘ భవన నిర్మాణం కోసం గ్రామ సర్పంచ్ ద్యావనపెల్లిసుధాకర్,గ్రామ పాలకవర్గంస్థలాన్ని కేటాయించి నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో విఓఏ గాజుల నిర్మల, గాజుల కవిత,గాజుల లక్ష్మి,రంగు పద్మ,బద్దం పుష్పలత,బద్దం జ్యోతి, కోల అంజలి, గుండ తిరుపతి,దర్మాజి చంద్ర ద్రశేఖర్,దర్మాజిరాజయ్య,గ్రామ వార్డు సభ్యులు కాల్ల సారవ్వ,ఎల్కటూరి లక్ష్మిరాజం, తదిత రులు పాల్గొన్నారు.

# క్యాలెండరు 2026ను ఆవిష్కరించిన అదనపు కలెక్టర్



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 22 :** రామగుండం మున్సిపల్ కార్యాలయంలో పెద్దపల్లి జిల్లా పద్మశాలి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కొలిపాక సారయ్య అధ్యక్షతన అడిషనల్ కలెక్టరు (స్థానిక సంస్థలు) జల్ద అరుణశ్రీ చేతుల మీదుగా తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం క్యాలెండరు 2026ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ అరుణశ్రీ మాట్లాడుతూ.... ఉద్యోగులు ఐక్యతగా ఉండి సేవాభావంతో పనిచేయాలని అన్నారు .సమాజ సేవలో పద్మశాలి ఉద్యోగులు ముందుండాలి,ఒకరికొకరు పరస్పరం సహకరించుకుని,అవసరాలకు సహాయంచేస్తూ,పేదలకు అండగా ఉండే కార్యక్రమాలు చేస్తూ అందరిమన్నలను పొందాలని పిలుపునిచ్చారు. మొదట శ్రీమతి అరుణశ్రీని కలిసిన సంఘ సభ్యులు సంఘ కార్యక్రమాల గురించి వివరించారు. తదుపరి మార్కండేయుని ఫోటోకు పూలమాల వేసి,నమస్కరించి టిపియుయస్ క్యాలెండరును ఆవిష్కరణ చేసారు. ఈ కార్యక్రమములో జిల్లా ప్రధాన కార్యదర్శి పరికిపండ్ల కోటేశం, కోశాధికారి కొలిపాక నగేష్, ఉపాధ్యక్షులు తాటికొండ శంకర్, తాటికొండ వెంకటేశ్వర్లు,సహాయ కార్యదర్శులు వేముల సతీష్ కుమార్, అనుమాండ్ల రాజశేఖర్,ధర్మపురి శ్రీవాణి,ఆర్గనైజింగ్ సెక్రటరీలు బండి సంతోష్ భార్గవ్,ప్రచార కార్యదర్శి పెండెం సత్యనారాయణలతో పాటు ప్రాథమిక సభ్యులు చింతకింది శ్రీనివాస్,దొంతుల సురేష్, డాక్టర్ ఒల్లాల రామకృష్ణ,కోడూరి రమేష్, దుస్స రవీందర్,గుడిమల్ల సత్యనారాయణ, తదీతరులు పాల్గొన్నారు.

# క్రీడలు శారీరక దృఢత్వానికి,మానసిక ఉల్లాసానికి తోడ్పడతాయి

**-మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య నాగరాజు**

**-ఘనంగా రామగిరి నంబమ్మ, కన్నం బొందయ్య స్మారక క్రికెట్ టోర్నమెంట్**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ (ముస్త్యాల) జనవరి 22 :** గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులలో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికితీసేందుకు క్రీడలు ఎంతో దోహదపడతాయని నిర్వాహకులు రామగిరి లావణ్య నాగరాజు పేర్కొన్నారు. సుందిళ్ల,ముస్త్యాల యువత కోసం స్వర్గీయ రామగిరి నంబమ్మ మరియు కన్నం బొందయ్య స్మారకార్థం ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్‌ను వారు ప్రారంభించారు. అనంతరం లావణ్య, నాగరాజు ఆధ్వర్యంలో టీ-షర్టుల పంపిణీ చేయడం జరిగింది. ఈ టోర్నమెంట్‌లో పాల్గొంటున్న క్రీడాకారులను ప్రోత్స హించేందుకు రామగిరి లావణ్య నాగరాజు ప్రత్యేక చొరవ తీసుకున్నారు. టోర్నీలో పాల్గొనే ప్రతి టీమ్ సభ్యులకు వారు సొంత ఖర్చులతో టీ-షర్టులను పంపిణీ చేశారు. క్రీడాకారులు క్రమ శిక్షణతో ఆడి మంచి పేరు తీసుకు రావాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు.

**నగదు బహుమతుల వివరాలు...**

యువతను ప్రోత్సహించేందుకు ఈ టోర్నమెంట్‌లో ఆకర్షణీయమైన నగదు బహుమతులను ప్రకటించారు :

**ప్రథమ బహుమతి:** రూ. 10,000/- మరియు విజేత ట్రోఫీ.

**ద్వితీయ బహుమతి:** రూ. 5,000/- మరియు రన్నరప్ ట్రోఫీ.

ఇవ్వడం జరుగుతుందని వారు పేర్కొన్నారు.

**ముస్త్యాల యువత కృషితో.....**

సుందిల్ల ,ముస్త్యాల యువత సభ్యులు ఈ టోర్నమెంట్ విజయవంతం కావడానికి అహర్నిశలు కృషి చేస్తున్నారు. గ్రామంలో పండుగ వాతావరణంలో నిర్వహిస్తున్న ఈ పోటీలను చూసేందుకు చుట్టుపక్కల గ్రామాల నుంచి క్రీడాభిమానులు భారీగా తరలివస్తున్నారు. క్రీడలు కేవలం వినోదం కోసమే కాకుండా, శారీరక దృఢత్వానికి మరియు మానసిక ఉల్లాసానికి తోడ్పడతాయని లావణ్య నాగరాజు కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, యువజన సంఘాల సభ్యులు మరియు గ్రామస్తులు యువకులు పాల్గొన్నారు.



# పద్మశాలీలు పుర ఎన్నికల్లో సత్తా చాటాలి

**-రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ వాసాల రమేష్**



**చురకలు విలేఖరి,కరీంనగర్, జనవరి, 22 :** రాబోయే మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో పద్మశాలీలు సత్తా చాటాల్సిన అవసరం ఉందని తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ వాసాల రమేష్, తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మెతుకు సత్యం అన్నారు. జిల్లా పద్మశాలి సంఘం, సంక్షేమ ట్రస్ట్ ఆధ్వర్యంలో పద్మశాలి ట్రస్ట్ భవన్లో నిర్వహించిన కార్యక్రమానికి ఆడిచర్ల రాజు సమన్వయకర్తగా నిర్వహించిన కార్యక్రమానికి వారు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కరీంనగర్ కార్పొరేషన్ తో పాటు హుజురాబాద్, జమ్మికుంట, చొప్పదండి మున్సిపల్ ఎన్నికల్లో పద్మశాలీలు వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని బరిలో నిలవాలన్నారు. పోటీలో ఉండే అభ్యర్థుల కోసం జిల్లా పద్మశాలి సంఘం, కోర్ కమిటీ విస్తృతంగా ప్రచారం చేస్తుందన్నారు. పార్టీలకు అతీతంగా ప్రచారం నిర్వహించడం జరుగుతుందన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో రిజర్వేషన్ల ఆధారంగా మేయర్, డిప్యూటీ మేయర్, మున్సిపల్ చైర్మన్ పదవులు వచ్చే అవకాశాలు ఉన్నాయన్నారు. 30 మందికి పైగా పద్మశాలీలు బరిలో ఉండేందుకు ఉత్సాహంగా ఎన్నికల బరిలోకి రావడం అభినందనీయమన్నారు. వారికి జిల్లా పద్మశాలి సంఘం తోపాటు అనుబంధ సంఘాలు పూర్తి మద్దతును తెలియజేస్తుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి వోల్లాల కృష్ణ హరి, పోపా అధ్యక్షులు పో లు సత్యనారాయణ, పట్టణ అధ్యక్షులు గడ్డం శ్రీరాములు, యువజన సంఘం అధ్యక్షులు గుడిమల్ల శ్రీకాంత్, జిల్లా నాయకులు అల్లభద్రయ్య, మల్లికార్జున్ దేవ్, ఇప్పనపల్లి సాంబయ్య, స్వర్గం నర్సయ్య, వేముల విష్ణు, మల్లికార్జున్, జక్కని సంజీవ్,వోడ్నాల రవీందర్, వంగర ఆంజనేయులు, వేముల చంద్రశేఖర్, గజవెల్లి కనకయ్య, తెల్ల చంద్రశేఖర్, తదితరులున్నారు.

## కుల సంఘాల ప్రతినిధులతో కోతులను పట్టేందుకు తీర్మానం

**-ప్రతి ఇంటికి రూ.250 రూపాయలు**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జనవరి 22 :** ఎల్లారెడ్డి పేట మేజర్ గ్రామపంచాయితీలో కోతుల బెడద తీర్చేందుకు సర్పంచ్ ఎలగందుల నర్సింలు అద్యక్షతన ఉపసర్పంచ్ బందారపు బాల్‌రెడ్డి,వార్డు సభ్యులతో పాటు వివిధ కుల సంఘాల ప్రతినిదులతో గురువారం సమావేశాన్ని గ్రామపంచాయతీలో ఏర్పాటు చేశారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో పెరిగిపోయిన కోతులను పట్టేందుకు సుమారు 5 లక్షల రూపాయలు ఖర్చు అవుతున్నట్లు పేర్కొన్నారు.. ఈ సందర్భంగా ప్రతి కులం నుండి ఇంటింటికి రూ. 250 చొప్పున వసూలు చేసి గ్రామపంచాయతీలో అందజేయాలని తీర్మానించారు. ఈ సందర్భంగా అన్ని కుల సంఘాల సభ్యులు ఆమోదం తెలిపారు. ఫిబ్రవరి ఫస్ట్ వరకు అన్ని కుల సంఘాల పెద్దలు డబ్బులు జమ చేసి ఇవ్వాలని సర్పంచ్ ఎలగందుల నర్సింలు కోరారు. ఫిబ్రవరి మొదటి వారంలో కోతులను తరలించే కార్యక్రమాన్ని ప్రారంభించాలని నిర్ణయించారు.

## మందుబాబులకు శిక్ష...

**-రెండు రోజులు ట్రాఫిక్ డ్యూటీ...**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ (పెద్దపల్లి) జనవరి 22 :** మద్యం మత్తులో పట్టుబడ్డ నలుగురు యువకులకు పెద్దపల్లి న్యాయమూర్తి రెండు రోజులపాటు ట్రాఫిక్ డ్యూటీ నిర్వహించాలని శిక్ష విధించారు. పెద్దపల్లి మద్యం మత్తులో వాహనం నడుపుతూ పెద్దపల్లి ట్రాఫిక్ పోలీసులకు పట్టుబడినా కాచాపూర్ గ్రామానికి చెందిన తీగల అజయ్ , చందపల్లి కి చెందిన పర్శ తిరుపతి, చిన్నకల్వల కు చెందిన మెరుగు సతీష్ మరియు ఖిలవనపర్తి కి చెందిన తలారి రాహుల్ అని నలుగురు వ్యక్తులను గౌరవ కోర్ట్ ముందు హాజరుపరచగా పెద్దపల్లి న్యాయమూర్తి మంజుల రూ. 500/- జరిమానా విధించడంతో పాటు, 2 రోజుల పాటు ట్రాఫిక్ డ్యూటీ నిర్వహించాల్సిందిగా ఆదేశాలు జారీ చేయడం జరిగింది. దానిలో భాగంగా ఈరోజు పెద్దపల్లి పట్టణంలో ట్రాఫిక్ విధులు నిర్వర్తించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో విచారణ ఎదుర్కొన్న మందుబాబులకు తీర్పుకు అనుగుణంగా ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ సమక్షంలో కమాన్, బస్టాండ్ కూడలిలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణ విధులు నిర్వర్తించారు.

## విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణి



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 22 :** మంథని మండలంలోని కన్నాల ప్రభుత్వ జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్లో విద్యార్థులకు ఉచితంగా స్టడీ మెటీరియల్ గ్రామ సర్పంచ్ గుడిసె గట్టయ్యయాదవ్ గురువారం అందజేశారు . ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదువుకొని గ్రామానికి మంచి పేరు తేవాలని ఈ స్టడీ మెటీరియల్ ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం హరిప్రసాద్ మరియు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# పదవ తరగతి వార్షిక పరీక్షలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

**-ఉపాధ్యాయులు స్పెషల్ కేర్ తీసుకోవాలి**

**-ఉపసర్పంచ్ బొడ్డు రాజు**

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జనవరి 22 :** పదవ తరగతి వార్షిక పరిక్షలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని ఉపాధ్యాయులు స్పెషల్ కేర్ తీసుకోవాలని బండలింగంపల్లి ఉపసర్పంచ్ బొడ్డు రాజు విద్యార్థులకు పిలుపునిచ్చారు.ఎల్లారెడ్డి పేట మండలం బండలింగంపల్లి పాఠశాలలో గేమ్స్ ను ఉపసర్పంచ్ బొడ్డు రాజు పాఠశాల ప్రదానోపాధ్యాయులుతో కలిసి



గురువారం ప్రారంభించారు,ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఏల్లగౌడ్,బాలచందర్ యాదవ్ ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు. ప్రధానోపాధ్యాయులు స్టాఫ్ జనవరి 26 రోజున స్వీట్ పంపిణీ గురించి ఉప సర్పంచ్ ను కోరగా వెంటనే స్పందించి 200 మంది హైస్కూల్ విద్యార్థులకు ,ప్రైమరీ స్కూల్ కు చెందిన 180 మంది విద్యార్థులకు మొత్తం 380 మంది విద్యార్థులకు స్వీట్ పంపిణీకి 8000 రూపాయల స్వీట్ పంపిణీ చేస్తానని హామీ ఇచ్చారు.అలాగే విద్యార్థులకు స్టడీ మేటిరియల్ గురించి మాట్లాడి రేపు జరగబోయే SSC బోర్డు ఎగ్జామ్‌లో వంద శాతం ఉత్తీర్ణత సాధించే దిశగా స్పెషల్ కేర్ ఉండాలని ప్రధానోపాధ్యాయులకు ఉపాధ్యాయులను కోరారు.ఈ సందర్భంగా ఉపసర్పంచ్ రాజు ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు ధన్యవాదాలు తెలిపారు.

## ఆర్టీసీ బస్సు ఢీకొని వ్యక్తి మృతి



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జనవరి 22 :** ఎల్లారెడ్డిపేట మండలం దుమాల గ్రామానికి చెందిన అనంతయ్య (75) అనే వ్యక్తి ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా వెనకాల నుంచి ఎలక్ట్రానికల్ బస్సు ఢీకొట్టింది.ఈ సంఘటనలో అనంతయ్య తలపగిలి కుడి కాలు నుజ్జునుజ్జు అయ్యి బాగా రక్తస్రావమై ప్రాణాల తో కొట్టుమిట్టాడుతూ కొన ఊపిరిలో ఉన్న అతనిని స్థానికులు 108లో మండల కేంద్రంలో ని ఓ ప్రవేట్ ఆసుపత్రికి తరలించారు.అక్కడ మృతి చెందాడు ఎల్లారెడ్డి పేట పోలీసులు సంఘటన స్థలం చేరుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.శవాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం సిరిసిల్ల ఏరియా ఆసుపత్రికి తరలించారు, అనంతయ్య కుటుంబ సభ్యులకు ఆర్టీసీ నుండి రూ.20 లక్షల నష్టపరిహారం ఇవ్వాలిఉప సర్పంచ్ బంధారపు బాల్ రెడ్డి,బస్సు ప్రమాదంలో అనంతయ్య మృతిచెందడం బాధకరమని ఉప సర్పంచ్ బంధారపు బాల్ రెడ్డి విచారం వ్యక్తం చేశారు.. ఆయన కుటుంబ సభ్యులకు ఆర్టీసీ నుండి రూ.20 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## అల్మాస్‌పూర్‌లో సిఎంఆర్ రిలీఫ్ చెక్కుల పంపిణీ



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జనవరి 22 :** ఎల్లారెడ్డి పెట మండలం అల్మాస్ పూర్ గ్రామం లో స్థానిక సర్పంచ్ నాగెల్లీ వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో లబ్ధిదారులైన రెండ్ల లక్ష్మి కి 42500 రూపాయలు నాగెళ్ళీ లక్ష్మారెడ్డి కి 19000 రూపాయల చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం లో వున్న హామీలని అర్హులైన వారందరికీ అందేలా చూస్తామని ఏలాంటి సమస్యలు వున్న గ్రామ పంచాయితీ దృష్టికి తీసుకువస్తే తప్పకుండా నెరవేరుస్తామన్నారు. ఈ కార్యక్రమం లో ఉపసర్పంచ్ కోర్రీ అనిల్ కుమార్,వార్డ్ మెంబర్లు సిరిసిల్ల సురేష్,లింగంపల్లి సత్తయ్య, వుచ్చిడి పవన్ రెడ్డి వ్యవసాయ కమిటీ డైరెక్టర్ బాలయ్య కాంగ్రెస్ నాయకులు వంగళ మల్లారెడ్డి,నగెళ్ళి శ్రీనివాస్ రెడ్డి, మొగుళోజీ నాగరాజు,శనిగారం ఎల్లయ్య, హుస్సేన్, మట్ట సత్తిరెడ్డి గ్రామస్తులు తడకమాడ్ల కర్ణకర్, మధర్,రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 'అరైవ్ అలైవ్'రోడ్డు భద్రత

# అవగాహన కార్యక్రమం



**చురకలు క్రైమ్ ప్రతినిధి, కరీంనగర్, జనవరి 22 :** నగరంలోని మానేరు రివర్ ఫ్రంట్, లేక్ పోలీస్ అవుట్‌పోస్ట్ పరిధిలో రోడ్డు భద్రతపై అవగాహన కల్పించే ఉద్దేశంతో 'అరైవ్ అలైవ్' కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కరీంనగర్ టౌన్ ఏసీపీ వెంకటస్వామి, మరియు వన్ టౌన్ ఇన్‌స్పెక్టర్ రాంచందర్ రావు హాజరయ్యారు.ఈ సందర్భంగా డ్యామ్ పరిసర ప్రాంతాల్లో వాకర్స్ మరియు విద్యార్థులతో కలిసి భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ వెంకటస్వామి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను విధిగా పాటించాలని సూచించారు.ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్, కార్లలో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ ధరించాలన్నారు. బైక్‌లపై ముగ్గురు ప్రయాణించడం చట్టవిరుద్ధం మరియు ప్రమాదకరం అన్నారు.మద్యం సేవించి వాహనం నడపడం మద్యం మత్తులో వాహనాలు నడిపి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని, ఇతరుల ప్రాణాలకు నష్టం కలిగించకూడదన్నారు. వయసు నిండని పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని తెలిపారు. మితిమీరిన వేగం ప్రమాదాలకు ప్రధాన కారణం, కావున వేగ నియంత్రణ పాటించాలన్నారు.అనంతరం, రోడ్డు నిబంధనలను పాటిస్తామని, తోటి వారికి అవగాహన కల్పిస్తామని, ప్రమాదాల రహిత సమాజం కోసం కృషి చేస్తామని విద్యార్థులు మరియు వాకర్స్‌తో అధికారులు ప్రమాణం చేయించారు.ఈ కార్యక్రమంలో వన్ టౌన్ ఇన్స్పెక్టర్ రాంచందర్ రావు, లేక్ పోలీస్ అవుట్‌పోస్ట్ ఆర్.ఎస్.ఐ రమేష్, ఇతర పోలీస్ సిబ్బంది , పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.




## గ్రామాల్లో సమ్మక్క సారలమ్మ తల్లి తులాభారం



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 22 :** కమాన్ పూర్ మండలంలోని గ్రామాల్లో శ్రీ సమ్మక్క సారలమ్మ తల్లికి సమర్పించే బంగారం తులాభారం ఎక్కడ చూసినా దర్శనమిస్తోంది.రెండు సంవత్సరాలకు ఒకసారి వచ్చే శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర తెలంగాణలో ప్రాచుర్యం పొందింది.ఇందులో భాగంగా కమాన్ పూర్ మండలంలోని గుండారం, జూలపల్లి, రొంపి కుంట,నాగారం, పెంచికల పేట,పేరా పల్లి,తదితర గ్రామాల్లో కిరాణం షాపులు కిటకిటలాడుతున్నాయి. ఆయా షాపుల వద్ద ప్రత్యేకంగా కాంట (తరాజు) పెట్టి వాటిపై కూర్చున్న తర్వాత తులాభారం వేసుకొని అంత బెల్లం (బంగారం) మొక్కు ప్రకారంగా తీసుకొని గ్రామీణ ప్రాంతాల్లో పంపిణీ చేయడం కనిపిస్తోంది. అలాగే ప్రస్తుతం సమ్మక్క సారలమల జోరు గ్రామీణ ప్రాంతాల్లో తల్లికి మేక సమర్పించి ఉత్సవాలు చేసుకోవడం జరుగుతుంది. ఈనెల 27 నుండి 29 వరకు సమ్మక సాలమ్మ జాతర కొనసాగుతుంది. గ్రామాల్లో శ్రీ సమ్మక్క సారలమ్మ తల్లి పండుగ వాతావరణం నెలకొంది.

## టీ హౌస్ ప్రారంభం

**-ప్రారంభించిన డాక్టర్ సత్యనారాయణ స్వామి,**

**సర్పంచ్ ఎలగందుల నర్సింహులు**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జనవరి 22 :** వ్యాపార రంగంలో నేడు తీవ్ర పోటీ తత్వం పెరిగిందని దానిని నిలదొక్కుకొని పనిచేస్తేనే బ్రతుకుదెరువు అనేది సాధ్యమని అశ్విని హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సత్యనారాయణ స్వామి అన్నారు.ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని ఐఓబి బ్యాంకు ప్రక్కన టీ హౌస్‌ను అశ్విని హాస్పిటల్ వ్యవస్థాపకులు డాక్టర్ సత్యనారాయణ స్వామి సర్పంచ్ ఎలగందుల నరసింహులుతో కలిసి గురువారం ప్రారంభించారు.అశ్విని హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ జి సత్యనారాయణస్వామి మాట్లాడుతూ హోటల్ రంగం లో నేడు గుణాత్మకమైన మార్పులు వచ్చాయని ఆరోగ్యానికి సంబంధించిన టీలు విక్రయాలు జరుగుతున్నాయన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బందారపు బాల్రెడ్డి,రాజన్నపేట సర్పంచ్ బాపురెడ్డి,మండల మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు నంది కిషన్, సీనియర్ జర్నలిస్టు బండారి బాల్ రెడ్డి,మాజీ ఏఎంసి చైర్మన్ గుల్లపల్లి నరసింహారెడ్డి, ప్రముఖ ఫోటోగ్రాఫర్ ముత్యాల ప్రభాకర్ రెడ్డి,వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గెజిటెడ్ ఉద్యోగుల క్యాలెండర్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 22 :** తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం పెద్దపెల్లి జిల్లా శాఖ 2026 సంవత్సరం క్యాలెండర్‌ను కోయ శ్రీహర్ష, కలెక్టర్ పెద్దపల్లి ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు తూము రవీందర్ కార్యదర్శి లెంకల బ్రహ్మానందరెడ్డి,అసోసియేట్ ప్రెసిడెంట్ శ్రీమతి కె అలివేణి,ఉపాధ్యక్షులు వై.కుమార్,ఎండి సాజిద్ అలీ,డాక్టర్ డి రాజు, సంయుక్త కార్యదర్శులు గొడిశల శ్రీనివాస్,పల్లాటి శ్రీనివాస్,శ్రీమతి రౌతు అలేఖ్య, కార్యాలయ కార్యదర్శి వెంగళ రవీంద్రనాథ్, క్రీడల కార్యదర్శి మండల రవీందర్, కార్యవర్గ సభ్యులు కుమారి కొత్తూరి సింధూరి తదితరులు పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడపరాదు

**-కమాన్‌పూర్ ఎస్సై కొట్టే ప్రసాద్**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 22 :** వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపరాదని ఎస్సై కొట్టే ప్రసాద్ అన్నారు. గురువారం కమాన్ పూర్ మండల కేంద్రంలో స్టేట్ బ్యాంకు వద్ద ప్రజలకు వాహనదారులకు అవగాహన నిర్వహించారు.ఈ సందర్భంగా రోడ్డు భద్రత పాటించి ప్రమాదాలు నివారించే బాధ్యత ప్రతి వాహనదారునిపై ఉందని కమాన్ పూర్ ఎస్సై కొట్టే ప్రసాద్ అన్నారు.గురు వారం"అరేవ్ అలీవ్ "కార్యక్రమంలో భాగంగా కమాన్‌పూర్ క్రాస్ రోడ్డు వద్ద ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు.రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రభుత్వం ఎన్నో అవగాహన సదస్సులను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎస్ఐ అన్నారు. వాహన దారులు రోడ్డు భద్రత పాటించినప్పుడే వాహనాలు ప్రమాదాలకు గురి కావని అన్నారు. ప్రమాదాలకు కారణం మద్యం సేవించి వాహనాలు నడపడం అతి వేగంగా వెళ్లడం ముఖ్య కారణమని పేర్కొన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ పెట్టుకోవాలని అలాగే కార్లు నడిపేవారు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని సూచించారు. చాలామంది రోడ్డు భద్రత పాటించడం లేదని దీంతో ఎదురుగా వచ్చే వారికి సైతం ప్రమాదాలు జరిగే సూచనలు ఉన్నాయని అన్నారు.మొబైల్ మాట్లాడుతూ నడపడం ప్రమాదకరమని సూచించారు.తమపై కుటుంబ సభ్యులు ఎంతో ఆధారపడి ఉంటారని వాహనం పై వెళ్లేటప్పుడు తగు సూచనలు పాటించి జాగ్రత్తగా వెళ్లాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏ ఎస్ ఐ ఖలీల్‌ఖాన్,బాపన్న,జంగిలి రమేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న అంతర్గాం ఎస్సై

**-క్షతగాత్రులను తన వాహనంలో ఆసుపత్రికి తరలింపు**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 22 :** రామగుండం నియోజక వర్గంలోని టి టి ఎస్ అంతర్గం పెద్ద బావి మూల వద్ద పెద్దంపేట నుంచి అంతర్గాం వస్తున్నటువంటి అంతర్గాంకు చెందిన ఆటో బోల్తా పడి ఆటో డ్రైవర్ తో సహా ముగ్గురు ప్రయాణికులకు తీవ్ర గాయాలు కావడం జరిగింది.సమా చారం అందుకొని సంఘటన స్థలానికి చేరుకున్న అంతర్గాం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బోగె వెంకటస్వామి అత్యవసర 108 అందుబాటులో లేకపోవడంతో తాను వారి పోలీస్ జీప్‌లో గాయలైన ఆటో డ్రైవర్‌ను,దారివైపుగా వస్తున్నటు వంటి ఆటోలలో గాయాలైనటువంటి వారిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలిం చడం జరిగింది.వివరాల్లోకి వెళితే టిటిఎస్ అంతర్గాం గ్రామానికి నేరెళ్ల పద్మ అమృతమ్మ ఒకే కుటుంబానికి చెందిన వ్యక్తులు,అక్బర్ నగర్‌కు చెందిన ఓదమ్మ,టిటిఎస్ అంతర్గాం గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్,పెద్దంపేట పోచమ్మ వద్దకు వెళ్లి రాగా ఆటో బోల్తా పడి గాయాలు పాలు కావడం జరిగిం దని తదుపరి విషయాలు తెలుసుకుని కేసు దర్యాప్తు చేస్తున్నట్టు అంతర్గాం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ భోగె వెంకట స్వామి తెలిపారు.అంతే కాకుండా సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ దగ్గరుండి తన జీబీలో గాయాల పాలైన వారిని ఎక్కించి మానవత్వం చాటడం జరిగింది.

# ఫిబ్రవరి చివరి నాటికి ప్యాక్స్ ద్వారా విద్యుత్ ఉత్పత్తి ప్రారంభించాలి

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
**-మార్చి వరకు పి.హెచ్.సి పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలి**
**-మంథనిలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ (మంథని) జనవరి 22 :**

పెద్దపల్లి జిల్లాలో సహకార సంస్థల ఆధ్వర్యంలో చేపడుతున్న పీఎం-కుసుమ్ సోలార్ ప్రాజెక్టు పనుల్లో వేగం పెంచాలని, ఫిబ్రవరి నెలాఖరు లోగా గ్రిడ్‌కు అనుసంధానం అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష గురువారం మంథని మండలంలో విస్తృతంగా పర్యటించారు. మంథని మండలం కన్నాల గ్రామం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, నాగారం గ్రామంలో ఎంపిపిఎస్, పీ.హెచ్.సి సబ్ సెంటర్,గుంజపడుగు గ్రామంలో నిర్మాణంలో ఉన్న పీ.హెచ్.సి భవనం, జడ్పీహెచ్ఎస్,1 మెగా వాట్ సోలార్ ప్లాంట్ నిర్మాణం,మంథనిలోని ఆర్డిఓ కార్యాలయ నిర్మాణ పనులు, జడ్పీహెచ్ఎస్ బాలికలు,బుట్టుపల్లిలోని ఆర్ అండ్ ఆర్ పనులను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి కన్నాల పాఠశాలలో ప్రహరి గోడ, గేట్ ఏర్పాటు, మైనర్ మరమ్మత్తు పనులు త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు.నాగారం గ్రామంలోని పాఠశాలలో మంజూరు చేసిన పనులు, సబ్ సెంటర్ నిర్మాణ పనులు నెల రోజుల్లో లోగా పూర్తి చేయాలని అన్నారు.గుంజపడుగు జడ్పీహెచ్ఎస్ లో మంజూరు చేసిన అభివృద్ధి పనులు త్వరగా పూర్తిచేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకొని రావాలని కలెక్టర్ తెలిపారు.గుంజపడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రహరీ గోడ నిర్మాణ పనులు, అవసరమైన పరికరాల బిగింపు పూర్తి చేసి మార్చి నాటికీ హ్యాండ్ ఓవర్ చేయాలని అన్నారు. గుంజపడుగులో ఫ్యాక్స్ ద్వారా ఏర్పాటు చేసే సోలార్ ప్లాంట్ పనులు పూర్తి చేసి ఫిబ్రవరి చివరి నాటికి విద్యుత్ ఉత్పత్తి ప్రారంభించాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.సోలార్ ప్యానెల్స్ ఏర్పాటుతో పాటు, సమాంతరంగా విద్యుత్ రవాణా కోసం ట్రాన్స్ మిషన్ లైన్ నిర్మాణ పనులు కూడా రెండు రోజుల్లో మొదలు పెట్టాలని, దీనికి డిస్కం అధికారులు సహకరించాలని పేర్కొన్నారు. రెడ్కో విద్యుత్ శాఖలను మంచి సమన్వయం చేస్తున్నారని డీసీఓను అభినందించారు. తెలంగాణ రాష్ట్రంలో మొదటిసారిగా సహకార రంగంలో నిర్మిస్తున్న తొలి ప్రాజెక్టులు పెద్దపల్లి జిల్లాలో చేపట్టడం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్నామని, అందుకు సంబంధిత అధికారులు సంకల్ప సిద్ధితో కృషి చేయాలని సూచించారు.రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఆధ్వర్యంలో నూతనంగా గోదాముల ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు తయారు చేయాలని కలెక్టర్ సూచించారు.బిట్టుపల్లి ఆర్&ఆర్ కాలనీ లో పెండింగ్ పనులు యుద్ధ ప్రాతిపదిక ను పూర్తి చేయాలని అన్నారు.ఆర్ & ఆర్ కాలనీలో అంతర్గత రోడ్లు, స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట డీసీఓ శ్రీమాల,రెడ్కో జిల్లా మేనేజర్ దురిశెట్టి మనోహర్, కేడీసీసీ బ్యాంకు సీఈఓ సత్యనారాయణ రావు, ఎంపిడిఓ శ్రీజ, తహశీల్దార్ అరీఫోద్దిన్, ఏడీఈ వెంకటనారాయణ, రెడ్కో డిఓ మునీందర్,ఏడీఓ లక్ష్మీకాంత్, గ్రీన్ సెక్యూర్ రమాకాంత్ , ఏఈ పి.ఆర్. అనుదీప్, విక్రమ్,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## చిన్న నీటి వనరుల గణన పరిశీలన



**చురకలు విలేఖరి వీణవంక జనవరి 22 :** కేంద్ర ప్రభుత్వం ప్రతి 5 సంవత్సరాలకు ఒక్కసారి నిర్వహించే చిన్న నీటి వనరుల గణన గురువారం వీణవంక మండల పరిధిలోని వల్భాపూర్ గ్రామంలో జిల్లా గణాంఖ అధికారి వి.కిషన్ రావు,తహశీల్దార్ రాజమల్లు కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..మండలంలోనీ అన్ని గ్రామాల రైతులు వారి బావులను జియో ట్రేసింగ్ చేయడానికి సహకరించాలని రైతులను కోరారు.వ్యవసాయ బావులు,విస్తీర్ణం వంటి కొన్ని అంశాలను మాత్రమే రైతులు తెలియజేయాలి.సర్వే పేరుతో వ్యక్తిగత వివరాలు ఓటిపిలు ఏ అధికారి అడగడు ఎవరు చెప్ప వద్దు అని సూచించారు.గ్రామలలోని పంచాయతీ కార్యదర్శులు,ఫీల్డ్ అసిస్టెంట్లు, ఏఈఓ,లు అన్నీ గ్రామాల రైతులు అందరు పాల్గోని జి.పి.ఓలకు సహకరించి సర్వే విజయవతం చేయాలనీ సూచించారు.ఈ కార్యక్రమములో మండల ప్రణాలికాధికారి జె.రమేష్,ఆర్.ఐ.లు నర్సయ్య,రవి,జిపిఓ నాగమణి,రైతులు పాల్గొన్నారు.

## నో హెల్మెట్..నో పెట్రోల్



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జనవరి 22 :** రోడ్డు భద్రత జాతీయ మాసోత్సవాల సందర్భంగా రాజన్న సిరిసిల్ల ఎస్పీ మహేష్ బి గీతే ఆదేశాను సారం ప్రతి బంక్ యజమానులు తమ బంక్‌లో నో హెల్మెట్..నో పెట్రోల్ ను సామాజిక బాధ్యతగా అమలు చేయాలని ఎల్లారెడ్డిపేట ఎస్సై కే రాహుల్ రెడ్డి తెలిపారు.రోడ్డు ప్రమాదాల కారణంగా కుటుంబాలు వీధిన పడుతున్నాయని, వాహనదారుడు క్రమశిక్షణతో వాహనలు నడపడం ద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించుకోవచ్చని ఎస్ఐ రహూల్ రెడ్డి తెలిపారు.పెట్రోల్ బంక్ యజమానులు సామాజిక బాధ్యతగా నో హెల్మెట్ నో పెట్రోల్ అమలు చేయాలని,వాహన దారులు హెల్మెట్ కచ్చితంగా పెట్టుకొని వాళ్ళ ప్రాణ రక్షణ చేసుకునే విధంగా చేయుటకు ఈ నో హెల్మెట్ నో పెట్రోల్ విధానంను ప్రతీ ఒక్క వాహన దారులు విధిగా పాటించాలి అని ఆయన కోరారు.

## భూభారతి భూసర్వేపై అవగాహనా



**చురకలు ప్రతినిధి,బీర్‌పూర్,జనవరి 22 :** జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలంలోని నేదునూరు గ్రామంలో గురువారం భూభారతి భూసర్వే/ రిసర్వేపై గ్రామస్తులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్.లత,జగిత్యాల ఆర్డీవో మధుసూదన్లు పలు అంశాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జి.సుజాత, అసిస్టెంట్ డైరెక్టర్ భూమి కొలతల మరియు రికార్డులు కిషన్ ప్రసాద్, డిఐ విట్టల్,డిప్యూటి తహసీల్దార్ శ్రీనివాస్,ఆర్ఐ శ్రీనివాస్,జిపివో సత్యం, సుధాకర్, కొల్వాయి గ్రామ సర్పంచ్ రంగు లక్ష్మణ్,ఉప సర్పంచ్,గ్రామస్తులు పాల్గొన్నారు.

# రేకుర్తి సమ్మక్క-సారక్క జాతరకు పటిష్ట బందోబస్తు

**-సీపీ గౌష్ ఆలం**
**-క్షేత్రస్థాయిలో ఏర్పాట్లను పరిశీలించిన పోలీస్ కమిషనర్**
**-భక్తులకు అసౌకర్యం కలగకుండా బారికేడింగ్, ట్రాఫిక్ నియంత్రణపై కీలక ఆదేశాలు**



**చురకలు క్రైమ్ ప్రతినిధి కరీంనగర్,జనవరి 22 :** స్థానిక రేకుర్తిలో జనవరి 28 నుండి 31 వరకు)అత్యంత వైభవంగా జరగనున్న సమ్మక్క-సారక్క జాతరను పురస్కరించు కొని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం గురువారం బందోబస్తు ఏర్పాట్లను ప్రత్యక్షంగా పరిశీలించారు. జాతర జరిగే ప్రాంతాన్ని సందర్శించిన సీపీ, బందోబస్తు మ్యాప్‌ను పర్యవేక్షించి అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, జాతరకు వచ్చే వేలాది మంది భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పటిష్టమైన భద్రత కల్పించాలని అధికారులను ఆదేశించారు. అమ్మవార్ల గద్దెల వద్ద భక్తుల రద్దీని నియంత్రిం చేందుకు పటిష్టమైన బారికేడింగ్ ఏర్పాటు చేయాలన్నారు. జాతర ప్రాంగణంలో నిరంతర నిఘా కోసం ప్రత్యేక పోలీస్ కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసి, భక్తులకు అవసరమైన సహాయం అందించాల న్నారు. జాతర సమయంలో వాహనాల రద్దీ పెరిగే అవకాశం ఉన్నందున,ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పార్కింగ్ స్థలాలను కేటాయించి,రాకపోకలను క్రమబద్ధీకరిం చాలని సూచించారు. భక్తుల దర్శనం సజావుగా సాగేలా ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్లు క్షేత్రస్థాయిలో సిబ్బందిని సమన్వయం చేసుకోవాల న్నారు. అనంతరం ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు సీపీ అమ్మ వార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ విజయకుమార్,ఇన్‌స్పెక్టర్ బిల్లా కోటేశ్వర్,ఇతర పోలీసు అధికారులు, ఆలయ కమిటీ సభ్యులు సిబ్బంది పాల్గొన్నారు.



# గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు చేయాలి

**-జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్. లత**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జనవరి 22 :** జగిత్యాల జిల్లాలో నిర్వహించనున్న గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు చేయాలని జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్. లత సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు. గురువారం సమీకృత కలెక్టరేట్ లోన గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్ల పై సం బంధిత అధికారులతో సమీక్ష నిర్వహిం చారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ బి.ఎస్. లత మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ వేడుకలు జిల్లాలోని ప్రతి శాఖకు చెందిన అధికారులు, సిబ్బంది వేడుకలకు తప్పనిసరిగా హాజరు కావాలని అదనపు కలెక్టర్ తెలిపారు. గణతంత్ర దినోత్సవ వేడుకలకు సంబం ధించి జాతీయ పతాక ఆవిష్కరణ ఏర్పాట్లు, గ్రౌండ్ సిద్ధం చేయడం మొదలగు ఏర్పాట్లు పోలీస్ శాఖ, రెవెన్యూ శాఖ అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలన్నారు. గణతంత్ర వేడుకల డయాస్, సీటింగ్ ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రోటోకాల్ ప్రకారం సీటింగ్ ఏర్పాట్లు చేయాలని, దీనిని అప్రమత్తంగా నిర్వహించాలన్నారు. వైద్య బృందాలచే శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ జిల్లా ప్రజలనుద్దేశించి చేసే ప్రగతి సందేశం రూపొందించేందుకు ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాల వివరాలను క్లుప్తంగా అందజేయాలన్నారు. గణతంత్ర వేడుకల అవసరమైన మేర త్రాగు నీటి ఆర్. డబ్ల్యూ.ఎస్ అధికారులు మున్సిపల్ కమిషనర్ సమన్వయంతో ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. గణతంత్ర దినోత్సవ వేడుకలలో సాంస్కృతిక కార్యక్రమాల కోసం పాఠశాల విద్యార్థులను తరలించే సమయంలో అప్రమత్తంగా ఉండాలని వారికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ విద్యాశాఖ అధికారికి సూచించారు. వివిధ శాఖల స్టాల్స్ ఏర్పాటు చేసే విధంగా డిఆర్డిఓ సమన్వయం చేసుకోవాలని తెలిపారు. గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు స్థానిక ఆర్డిఓ ఆర్డీవో, తహసీల్దార్, మున్సిపల్ కమిషనర్లు సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జగిత్యాల రెవిన్యూ డివిజనల్ అధికారి మధుసుధన్, కలెక్టరేట్ పరిపాలన అధికారి, డిఆర్డిఓ రఘువరన్, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికలకు "ఈటల" వచ్చేనా?

**-హుజురాబాద్లో రసకందాయంలో మున్సిపల్ రాజకీయం**



**(కోరెం సుధాకర్ రెడ్డి చురకలు ప్రతినిధి, హుజురాబాద్)**

హుజురాబాద్లో మున్సిపల్ రాజకీయం వేడెక్కుతోంది. మున్సిపల్ ఎన్నికల్లోనూ త్రిముఖ పోటీ ఉండబోతోంది. పార్టీ గుర్తుపై ఎన్నికలు జరగబోతున్నాయి. అయితే హుజురాబాద్ మున్సిపల్ చైర్మన్ స్థానం ఎస్సి మహిళ కాగా.. జమ్మికుంట స్థానం ఎస్సి జనరల్ అయింది. తాజాగా గురువారం కేంద్ర మంత్రి బండి సంజయ్ సమక్షంలో మాజీ జెడ్పి చైర్మన్ కనుమళ్ల విజయ గణపతి బి ఆర్ ఎస్ నుండి బీజేపీలో చేరడం హాట్ టాపిక్ గా మారింది. విజయ గణపతి దంపతులు గతంలో ఈటల రాజేందర్ తో కలిసి పనిచేసారు. అయితే.. వారు మున్సిపల్ చైర్మన్ పదవి ఆశించి బీజేపీలో చేరినట్లు ప్రచారం జరుగుతోంది. గ్రామపంచాయతీ ఎన్నికలకు మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ తన అభ్యర్థులను నిలిపి ప్రచారం చేసారు. మున్సిపల్ ఎన్నికలకు అయన అభ్యర్థులను నిలుపుతారా? లేదా? అభ్యర్థులను ఎవరు ఎంపిక చేస్తారు? బి ఫారాలు ఎవరు ఇస్తారు? అభ్యర్థుల ఎంపికలో ఈటల వర్గానికి ప్రాధాన్యం ఇస్తారా? లేదా? అన్న చర్చ బీజేపీలో జరుగుతోంది. తాజాగా కనుమళ్ల విజయ గణపతి దంపతులు బీజేపీలో బండి సంజయ్ సమక్షంలో చేరడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశం అవుతోంది. మున్సిపల్ ఎన్నికల్లో బండి వర్గమే కీలకంగా పనిచేస్తుందనే సంకేతాలు పరోక్షంగా వెలువడుతున్నట్లు రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు.

## బడుగు బలహీన వర్గాల

# సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



**-రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**చురకలు విలేకరి, ధర్మపురి, జనవరి 22 :** బడుగు బలహీన వర్గాల సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని, మహిళల ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. గురువారం ధర్మపురి పట్టణం లోని మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ చీరలు, ఇందిరమ్మ ఇళ్ల ఇంటి నెంబర్ పత్రాల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి మాట్లాడుతూ పేదలు,బలహీన వర్గాల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు.మహిళల ఆర్థిక భద్రతతో పాటు వారి గౌరవాన్ని పెంపొందించేందుకు ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందని పేర్కొన్నారు.ఇందిరమ్మ చీరల పంపిణీ,మహిళా స్వశక్తి సంఘాలకు వడ్డీలేని రుణాలు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, ప్రతి ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా,పేదలకు సొంతింటి కలనుసాకారం చేసే ఇందిరమ్మ ఇళ్ల వంటి కార్యక్రమాలు ప్రజలకు ఎంతో ప్రయోజనకరంగా ఉన్నాయన్నారు. అర్హులైన ప్రతి లబ్దిదారుడికి ప్రభుత్వ పథకాలు చేరేలా క్షేత్రస్థాయిలో అధికారులు బాధ్యతతో పనిచేయాలని మంత్రి ఆదే శించారు. ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన ఇంటి నెంబర్ రాని వారు ఇంకా ఉంటే వారికి కూడా త్వరలోనే పత్రాలు అందజేస్తా మని ఆయన తెలిపారు. ఈ సమావేశం లో మున్సిపల్ కమిషనర్ మామిళ్ల శ్రీనివాస్ రావు,తహసీల్దార్ ఎరుకొండ శ్రీనివాస్,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సంఘనబట్ల దినేష్,ఆలయ చైర్మన్ జక్కు రవీందర్ మాజీ కౌన్సిలర్లు వేముల నాగలక్ష్మి,సంఘనబట్ల సంతోషి, నాయకులు వేముల రాజేష్, చిపిరిశెట్టి రాజేష్, తదితరులు పాల్గొన్నారు.



# యువత క్రీడల వైపు మొగ్గుచూపాలి



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 22 :**

యువత క్రీడల వైపు మొగ్గు చూపాలి అని కమాన్ పూర్ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్ అన్నారు. కమాన్ పూర్ మండల కేంద్రంలో నిర్వహిస్తున్న కమాన్ పూర్ మండల బ్యాడ్మిన్ టోర్నమెంట్ ను గురువారం రాత్రి కమాన్ పూర్ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్ ప్రారంభించారు. యువత ఇటువంటి క్రీడలను ప్రోత్సహించి క్రీడలు నిర్వహించాలని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో యువత విద్యతోపాటు క్రీడల్లో రాణించాలని ఆయన అన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయని సత్యనారాయణ గౌడ్ పేర్కొన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ రఫిక్ సోహెల్ పాల్గొన్నారు. అలాగే బ్యాడ్మింటన్ టోర్నమెంట్ నిర్వహిస్తున్న నిర్వహిస్తున్న మేడగోని సాయికిరణ్ , కనుకుల మారుతి, తుళ్ల రాకేష్, బొమ్మడి వినయ్, జంగాపల్లి అభి, చిన్న సిద్ధార్థ, కోలేటి మహేష్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.